తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
16 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# హరహర మహాదేవ

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలయాలు కిక్కిరిశాయి. ఆలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు క్యూ లైన్‌ల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరగా, “ఓం నమఃశివాయ” నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి.

మిగతా లోపలి పేజీల్లో..

# సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ పర్యటన ఫలితమే ఫోర్ లైన్‌కు నిధులు

## కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు 60 – 70 సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి వరుసగా కేంద్ర మంత్రులను కలిసి పలుమార్లు రాష్ట్ర అభివృద్ధి పనులపై చేసిన విజ్ఞప్తుల మేరకు కేంద్రం స్పందించి ఆదివారం జడ్చర్ల గుడెబల్లూరు ఫోర్ లైన్‌కు మూడు వేల కోట్లు కేటాయించిందని, అందుకే కేంద్ర ప్రభుత్వానికి మంత్రులకు ధన్యవాదాలు చెబుతున్నామని రాష్ట్ర పాడి పశు సంధర్ధక, క్రీడా, డెయిరీ, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. జడ్చర్ల నుండి గుడెబల్లూర్ వరకు 3175 కోట్ల తో 4లేన్ ల రహదారి కి తనతో పాటు నారాయణపేట దేవరకద్ర మహబూబ్‌గర్ జడ్చర్ల ఎమ్మెల్యేలు సంయుక్తంగా సిఎం రేవంత్ రెడ్డిని కలిసి జాతీయ రహదారి కోరలేని విస్తరణ పనులపై వినతిపత్రం అందించామని, ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళినప్పుడు కేంద్ర మంత్రులను కలిసి ఈ ఫోర్ లైన్ పనులపై చర్చించారని ఆ సమయంలో కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని గుర్తు చేశారు. దాదాపు 70 సార్లు ఢిల్లీ పర్యటనకు తిరిగిన ఫలితమే ఫోర్ లైన్ జాతీయ రహదారికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రతి పక్షాలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 60 –70 సార్లు ఢిల్లీకి వెళ్లడం వలన ఫలితం ఏంటని విమర్శించారని, ఇప్పుడు జాతీయ రహదారికి నిధులు కేటాయించడం సీఎం రేవంత్ పర్యటన ఫలితమేనని తెలిపారు. మిగతా2లో

# పారదర్శకంగా మున్సిపల్ చైర్ పర్సన్ / వైస్ చైర్ పర్సన్ ఎన్నిక

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 (జనం సాక్షి): మెదక్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్/ వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను ఈ నెల 16.02.2026న సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలో 16వ తేదీన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్, 2019, 16.01.2020 నాటి ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం మిగతా3లో



# సొంతగూటికి 8వ వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్

కల్వకుర్తి ఫిబ్రవరి 15,(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగిఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు అలీ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన మంత్రి జూపల్లి

## - జూపల్లి కృష్ణారావు, అరుణ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



వీపనగండ్ల, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించడం కోసం మంత్రి జూపల్లి దృష్టికి తీసుకువెళ్లిన గ్రామ సర్పంచ్ బండారి రాముడు గ్రామ కాంగ్రెస్ నాయకులు చక్ర వెంకటేష్ వెంకట రాజయ్య, పుల్గాచర్ల గ్రామం నుంచి కల్వరాల గ్రామానికి మిషన్ భగీరథ పైపులైను గురించి జూపల్లి కృష్ణారావు, జూపల్లి అరుణ్ దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. స్పందించిన అధికారులు త్రాగునీరు శాశ్వత సమస్య పరిష్కార పనులను ప్రారంభించారు. గతంలో పైపులైన్లు పగిలిపోవడం, వివిధ సమస్యల నుండి పూర్తిస్థాయిలో సమిసి పోయేవిధంగా ఐరన్ పైపులు బిగించే పనులు ప్రారంభించారు. త్వరలో కల్వరాల గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు త్వరలో అందించే విధంగా పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, జూపల్లి అరుణ్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పనులను మిగతా2లో



## జనసంద్రంతో నిండిన శ్రీశ్రీ భ్రమరాంబిక గుంతమిట్ట రామలింగేశ్వర దేవాలయం

అల్లంపూర్ ఫిబ్రవరి 15 (జనం సాక్షి)
ఐజలో ఉదయం నాలుగు గంటల నుండి శివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు రావడం జరిగింది. అభిషేకాలు అర్చనలు పూజా కార్యక్రమాలతో దేవాలయంలో ఇప్పటికే భక్తులు పెద్ద ఎత్తున రావడంతో క్యూ లైన్‌లో దర్శనం జరుగుతూ ఉంది. భక్తులు పెద్ద సంఖ్యలో రావడం వల్ల ఆలయం ప్రాంతం కిక్కిరిసింది. దేవాలయం నిర్మాణం కొరకు భక్తులు డోనర్స్ పెద్ద ఎత్తున సహకరించడం వల్ల దేవాలయ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. భగవంతుని ప్రార్థిస్తూ దేవాలయ సేవకుడు మీకేఆర్ సాయి లక్ష్మి మహేష్ బాబు ధన్యవాదములు తెలిపారు.

## పోతారంలో ఉచిత మినరల్ వాటర్ ప్రారంభం

**– సర్పంచ్ పుట్ట వినోద మహేందర్**



తూప్రాన్ ఫిబ్రవరి 15 (జనం సాక్షి): మనోహరాబాద్ మండలంపోతారం గ్రామంలో సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆదివారం నాడు ఉచిత మినరల్ వాటర్ పంపిణి పథకాన్ని ప్రారంభించామని వినోద మహేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈమ్మడి దుర్గమ్మ, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచులు పుట్ట. ఆంజనేయులు, పులి. కుమార్ యాదవ్ గారు గ్రామ పెద్దలు, మహిళల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ పర్యటన ఫలితమే ఫోర్ లైన్‌కు నిధులు

ఈ ఏడాది ఏప్రిల్ నుండే రోడ్డు పనులు ప్రారంభం కావడం శుభ పరిణామమని అన్నారు. తన 5 శాఖలకు సంబంధించి కూడా చాలా సార్లు కేంద్ర మంత్రులను కలిశానని, పెద్ద ఎత్తున తన శాఖలకు సైతం నిధులు వస్తున్నాయని చెప్పారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హ్యామ్) పద్దతి లో తీసుకోవడం వల్ల లాభమేంటని చాలా మంది అర్థం పర్థం లేని మాటలు మాట్లాడారని.. ఇప్పుడు హ్యామ్ ద్వారానే 4 లేన్ రోడ్డు మంజూరు చేశారని గుర్తు చేశారు. దీంతోపాటు నారాయణపేట మక్తల్ ఫోర్ లైన్ రోడ్డు సైతం హ్యామ్ పద్ధతిలోనే చేపడుతున్నామని అది కూడా త్వరలో ప్రారంభం కానుందని అన్నారు. మరో పక్క కృష్ణమ్మ పరవళ్లు, మక్తల్–నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కానుందని, ఆ పథకానికి సైతం మక్తల్ పేరును జోడించాలని అడిగిన వెంటనే ఆ ప్రాజెక్టుకు మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం గా సీఎం రేవంత్ రెడ్డి నామకరణం చేశారని తెలిపారు. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారని అన్నారు. అంతకుముందు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముక్తల్ నియోజవర్గ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గవినోళ్ల బాలకృష్ణారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, రవికుమార్ యాదవ్, కోళ్ల వెంకటేష్, గణేష్ కుమార్, ఏ రవికుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, రహీం పటేల్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, రంజిత్ రెడ్డి, నాయకులు గోలపల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిన గ్రామ యువకులు



వీపనగండ్ల, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు యువతి, యువకులకు ఉదయం నడక ఆటలకు క్రీడా ప్రాంగణం లేకపోవడంతో గ్రామ ఉప సర్పంచ్ మధుగాని బాల పేరు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ యువకులు, క్రీడాకారులు అందరూ కలిసి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ యువకుల వివరాల ప్రకారం మండల తహసీల్దార్ భవనానికి కేటాయించిన స్థలం నిరుపయోగంగా ఉండడంతో ఏపుగా పెరిగిన ముళ్ళకంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించి క్రీడా స్థలాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో వీధిలైట్లు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో షటిల్, వాలీబాల్, వ్యాయామం లాంటి ఆటలు ఆడుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలు యువతి యువకుల ఆరోగ్యం దృశ్యం ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉదయం వ్యాయామం సాయంత్రం వ్యాయామం చేయడంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మద్దికండి బాలపీరు, శేఖర్, జెసిబి కృష్ణ, భరత్ రెడ్డి,మిద్దె శ్రీను, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



అల్లంపూర్ ఫిబ్రవరి 15 (జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ జోగులాంబ అమ్మవారిని ఎమ్మెల్యే విజయుడు ఆదివారం దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా బాల బ్రహ్మేశ్వర స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అప్పుడు స్వామివారి అనుగ్రహం, ఆశీస్సులు మీ మీ కుటుంబాలపై ఎల్లవేళలా నిలిచి ఉంటాయి" అని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

**ముున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**

జడ్చర్ల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కొనియాడారు. ఆదివారం 9వ వార్డు శంకరయ్య పల్లి తండాలోని శ్రీ తుల్జా భవాని ఆలయం వద్ద నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, భోగ్ బండారో కార్యక్రమంలో చైర్ పర్సన్ పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారాలకే ఆరాధ్య దైవం కాదని, పేద కుటుంబాల కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన మహా మనిషి అని, అటువంటి మహనీయుని జయంతి వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, కొత్త తండా సర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, 9వ వార్డు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలవేణి, విజయనగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ రాములు, దీపక్ రాథోడ్, మహేష్, గోపాల్, దినేష్, సురేష్, కిషన్, మన్యం, సూర్య చౌహన్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన మంత్రి జూపల్లి

సందర్శించిన కల్వరాల గ్రామ సర్పంచ్ బండారి రాముడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కల్వరాల గ్రామానికిఎస్సీ సబ్ ప్లాన్ విధులు 26 లక్షల మంజూరు గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ సిసి రోడ్లు మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సీ కాలనీలో సిసి రోడ్లకు పంచాయతీరాజ్ ఏఈ మస్తాన్, గ్రామ సర్పంచ్ బండారి రాముడు గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండారి రాముడు మాట్లాడుతూ మంత్రి జూపల్లి చొరవతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్లు వేయిస్తూ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను మంత్రిని అడిగి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎల్లయ్య స్వామి కాంగ్రెస్ రమేష్ గౌడ్,అఖిల్,పెంటయ్య వెంకటస్వామి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మానవ ప్రగతికి మూలం సైన్స్..

**ఆల్ ఇండియా జాతీయ కార్యదర్శి ఆశా మిశ్రా**




అచ్చంపేట ఫిబ్రవరి 15 జనం సాక్షి : ప్రస్తుత సమాజంలో మానవ మనుగడకు ప్రగతికి మూలం సైన్స్ అని, సైన్స్ లేనిది జీవితం లేదని ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ జాతీయ కార్యదర్శి ఆశా మిశ్రా అన్నారు. పట్టణం లోని టీటీడీ కల్యాణ మండపం దాసరి నరేందర్ ప్రాంగణంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఐదవ వార్షిక సమావేశాలు జరుగుతున్నాయి. ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని చోట్ల సైన్సు మానవ ప్రగతికి మూలం ఆ సైన్సు పెరగాలంటే శాస్త్రీయ ఆలోచన విధానం కలిగి ఉండాలన్నారు. సాంకేతిక అభివృద్ధికి సైన్స్ కారణం. కానీ ప్రజలను మూఢనమ్మకాల ఆలోచనలో ఉంచడానికి కార్పొరేట్ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వారు మాత్రం ఆ సాంకేతిక అభివృద్ధిని తమ దోపిడీ కోసం ఉపయోగించుకుంటున్నారని ఆశ మిశ్రా అన్నారు. పెరిగిన సాంకేతిక అభివృద్ధిని ఉపయోగించుకుంటూ పర్యావరణానికి విఘాతం కలిగించే చర్యలు చేపడుతూ మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి తెస్తున్నారని అన్నారు. ప్రస్తుత మానవ తరాలకు భవిష్యత్తు మానవ తరాలకు ఆటంకం కలిగించే చర్య ఏదైనా అది అభివృద్ధి కాదన్నారు. మానవ ప్రగతికి ఉపయోగపడే అభివృద్ధి అన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్, జిహెచ్ఎంసి మాజీ కమిషనర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. సమావేశాలను నిర్వహిస్తూ..మేధావుల జ్ఞానాన్ని సేకరించి ఆ జ్ఞానాన్ని ప్రజలకు పంచుతూ చైతన్యం చేయడంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పర్యావరణానికి ప్రజలకు ఇబ్బందిని కలిగించే ఆనే కలిగించే ప్లాస్టిక్ వినియోగం అధికమైందన్నారు. దాని ద్వారా ఇండియాలో కష్టపడి సంపాదించిన సొమ్ములో 20 శాతం వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని అన్నారు. సామాజిక బాధ్యత కలిగిన వాలంటీర్లు కనుమ రుగవుతున్నారు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించాలని సూచించారు. మూఢ నమ్మకాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు, బి.ఎన్.రెడ్డి, రామచంద్రయ్య, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, రామకృష్ణ, బలరాం, గోపాల్, దశరథం బాబురావు లక్ష్మణ్‌లు ఉన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవలాల్ మహారాజ్







నారాయణఖేడ్: ఫిబ్రవరి 15 (జనం సాక్షి)

-ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి...

గిరిజనుల ఆరాధ్య దైవం సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఖేడ్ పట్టణం లోని ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి స్వగృహంలో, మున్సిపాలిటీలోని సేవలాల్ చౌక్ దగ్గర నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, ఉమ్మడి మాజీ ప్రణాళిక సభ్యులు నగేష్ కుమార్ శెట్కర్ భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి దైవ భక్తుడని, ఆయన చూపిన మార్గంలోని గిరిజనులు నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**సంత్ సేవాలాల్ సేవలు చిరస్మరణీయం**

**మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**

జడ్చర్ల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కొనియాడారు. ఆదివారం 9వ వార్డు శంకరయ్య పల్లి తండాలోని శ్రీ తుల్జా భవాని ఆలయం వద్ద నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, భోగ్ బండారో కార్యక్రమంలో చైర్ పర్సన్ పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారాలకే ఆరాధ్య దైవం కాదని, పేద కుటుంబాల కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన మహా మనిషి అని, అటువంటి మహనీయుని జయంతి వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, కొత్త తండా సర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, 9వ వార్డు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలవేణి, విజయనగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ రాములు, దీపక్ రాథోడ్, మహేష్, గోపాల్, దినేష్, సురేష్, కిషన్, మన్యం, సూర్య చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కట్టుదిట్టమైన భద్రత

**- గద్వాల జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 15 (జనం సాక్షి);

జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రశాంతంగా, నిర్భయంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని గద్వాల పట్టణం,అయిజ, శాంతినగర్,అలంపూర్ మున్సిపాలిటీలలో ఈనెల 11న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించబడగా, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులు తమ తమ మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకునే ప్రక్రియ నేడు సోమవారం జరగనున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తోంది అని జిల్లా ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో, పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (పూర్వం 144 సి.ఆర్.పి.సి) అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిబంధనల ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా గుమికూడడం పూర్తిగా నిషేధం. అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా అమలులో కొనసాగుతుందని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అన్ని ఆంక్షలను ఖచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్పీ హెచ్చరించారు.మున్సిపల్ చైర్మన్,



వైస్ చైర్మన్ ఎన్నికల పక్రియ అనంతరం అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు,శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించి ఇట్టి ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికకు ప్రజాస్వామ్య బద్ధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కన్నుల పండుగ గా శివపార్వతుల కల్యాణం

శివ్వంపేట ఫిబ్రవరి 15 జనంసాక్షి : శివ్వంపేట మండలం పెద్దగొట్టి ముక్ల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం లో మహా శివరాత్రి పార్వదినోత్సవాన్నీ పురస్కరించుకొని దేవాలయం నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలో శివపార్వతుల కల్యాణోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు మహాదేవుడికి మహా న్యాసపూర్వక శత రుద్రాభిషేకం వేద పండితుల వేద ఘోషతో ఘనంగా చెపట్టారు. స్వామి వారి కల్యాణం ముగిసిన తర్వాత స్వామి పంచామృతాభిషేకం, ఆ తర్వాత హారతి, మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ పూజాది కతృవులన్నీ ప్రముఖ వేద పండితులు శాస్త్రుల అయోధ్య రామ శర్మ, చండిక శర్మ, దీరజ్, శర్మ, వినయ్ శర్మ లతో పాటు మరో 10 మంది వేద పండితుల పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, వార్డు మెంబర్లు అల్లాడి వీరేశం, నవీన్, బేరి సాయికుమార్, హరీష్, చేత్రి మల్లమ్మ, చేగురి లత, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మురళి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేష్ గౌడ్, గౌండ్ల నాగయ్య, వాకిటి వీరారెడ్డి, పోచయ్య,



ప్రభాకర్ గౌడ్, సింగిరెడ్డి అంజిరెడ్డి, మంగలి ఆంజనేయులు, రామారశీ నాగరాజు, వాకిటి అంజిరెడ్డి అరవింద్ రెడ్డి, పిల్లుట్ల గణేష్, జంగం నాగరాజు, కమిలి నగేష్, సామల గోపాల్, సామల వెంకటేష్ నగేష్, జంగని బిక్షపతి, మోకాల అనిల్, గంజి భిక్షపతి, జంగని బిక్షపతి, బాపని మహేష్, కొత్తల కిష్టయ్య, రామకృష్ణ, జిట్టా మహేష్, పెంటారెడ్డి, చేత్రి శ్రీకాంత్ చేత్రి గణేష్, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా మున్సిపల్ చైర్ పర్సన్ / వైస్ చైర్ పర్సన్ ఎన్నిక

చట్టబద్ధ విధానాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశం చెల్లుబాటు కావాలంటే మొత్తం అర్హత గల సభ్యులలో కనీసం 50 శాతం మంది హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రత్యక్షంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఉదయం 11.00 గంటలకు...ప్రమాణ స్వీకారం నిర్వహించాలని...మధ్యాహ్నం 12.30 గంటలకు చైర్‌పర్సన్ / అనంతరం వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించాలన్నారు. ఫారం ఏ , ఫారం బి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల అధికార ప్రతినిధిత్వానికి సంబంధించి... ఫారం ఏ ఎన్నికకు ముందు రోజు ఉదయం 11.00 గంటలలోగా సమర్పించాలని.. ఫారం బి ఎన్నిక రోజు ఉదయం 10.00 గంటలలోగా సమర్పించాలన్నారు. భద్రతా ఏర్పాట్లు పోలీసు అధికారులకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. సమావేశ ప్రాంగణం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనధికారిక వ్యక్తుల ప్రవేశం నిరోధించాలని..అవసరమైతే ఎన్నికైన సభ్యులకు భద్రత కల్పించాలన్నారు. పారదర్శకంగా స్వేచ్ఛాయుతంగా.. నిష్పాక్షికంగా. చట్టబద్ధంగా.. ఎన్నిక నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల దాహార్తి తీర్చడం సంతోషించదగ్గ విషయం

**- యువ నాయకుల సేవా కార్యక్రమాలు హర్షనీయం**

**- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

మెదక్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):

ఏడుపాయల వన దుర్గ మాత జాతరకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చాలని బిఆర్ ఎస్ యువ నాయకుడు కోనాపూర్ సంతోష్ చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతనశెట్టిపల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద ఏడుపాయల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కొల్చారం మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌశంకర్ గుప్తా, కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి తో కలిసి రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్వామి, ఆంజనేయులు, మోత్కు మల్లేశం, మహేష్, విజయ్, రమణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్ కుమార్, వేమారెడ్డి, ధనరాజ్, గౌరీ శంకర్, కాశీనాథ్, సిద్దు, సురేష్ గౌడ్, మురళి,భాగయ్య,శంకర్, భాస్కర్, జంగిటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



ఖిల్లా ఘనపురం, 15, ఫిబ్రవరి, (జనం సాక్షి) : ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు స్థానిక గిరిజన నాయకుల ఆధ్వర్యంలో అయినా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవంను రాష్ట్ర వ్యాప్తంగా మా గిరిజనులు ఘనంగా జరుపుకుంటున్నామని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మా గిరిజనులకు సమూచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. త్వరలో నే మండల కేంద్రంలో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అందుకు అన్ని గ్రామాల గిరిజనల నాయకులు మండల నాయకుల సహాయ సహకారాలు ఉండాలని తెలిపారు. కార్యక్రమం లో గిరిజన మండల నాయకులు ముడావత్ రవి నాయక్,ఆగారం ప్రకాష్, విజయ లక్ష్మి,రాముడు నాయక్,రాజు నాయక్,దేవుజ నాయక్, మన్య నాయక్,గోపాల్ నాయక్, గోనెలా నాగేష్, రాముడు నాయక్,నాణ్య నాయక్,గోవింద్ నాయక్,సోమ్లు నాయక్,పాండు నాయక్,లక్ష్మణ్ నాయక్,హర్య నాయక్,కళ్యా నాయక్,కృష్ణ నాయక్,శ్రీను నాయక్, రమేష్ నాయక్ మహిళలు,యువకులు పాల్గొన్నారు.

**ఎంపీ చొరవతో న్యాల్ కల్‌లో..**
**బంజారా భవన్‌ను ఏర్పాటు చేస్తాం**
పీఏసీఎస్ మాజీ చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి



న్యాల్ కల్, ఫిబ్రవరి 15, (జనం సాక్షి) : మండల కేంద్రమైన న్యాల్ కల్‌లో "బంజారా భవన్" (సేవాలాల్ సామూహిక భవనం) ఏర్పాటు చేస్తామని న్యాల్ కల్ సహకార సంఘం మాజీ చైర్మన్, అధికార పార్టీ సీనియర్ నాయకుడు సిద్ది లింగయ్య స్వామి స్పష్టం చేశారు. స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ దృష్టికి తీసుకువెళ్లి భవన నిర్మాణానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభయాత్ర కార్యక్రమంలో హాజరై మండల సేవాలాల్ మహారాజ్ సంగం శ్రేణులు కోరిన మేరకు ప్రకటించారు. అధికార పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సక్కులాల్, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. న్యాల్ కల్‌లోని ఆర్టీసీ బస్టాండ్ నుండి శివాజీ మహారాజ్ కూడలి వరకు భారీ శోభయాత్రను నిర్వహించారు. అనంతరం అధికార, విపక్ష పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు యూనస్ ఖాన్, ప్రవీణ్ కుమార్, సర్పంలు, పలువురు సేవాలాల్ భక్తులు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన యువకులు, మహిళలు ఆట, పాటలతో ఆడి పాడారు.



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సేవాలాల్ భక్తులు, స్థానిక అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు పాల్గొన్నారు.

**శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో**
**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





కల్వకుర్తి,ఫిబ్రవరి 15,(జనం సాక్షి) శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకునిఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు, టాస్క్-సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆమనగల్, వెల్దండ పట్టణ కేంద్రాలలో గిరిజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొని,సేవలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమని,సమానత్వం, సేవాభావం,ధర్మం వంటి గొప్ప విలువలను సమాజానికి అందించిన మహనీయుడని, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు. నేటియువత సేవాలాల్ మహారాజ్ బోధనలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులతో పాటు,ఆయా మండలాల గిరిజన సంఘాల నాయకులు, మహారాజ్ జయంతి నిర్వహణ సభ్యులు పాల్గొన్నారు.





**సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి**

రాజాపూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) : మండల కేంద్రంలో ని సంత్ సేవాలాల్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొని భోగి బండరో కార్యక్రమం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళమ్మ ,రాజాపూర్ సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్, నర్సింగ్ తాండ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర సేవాలాల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, నరేష్, గోవింద్ ,మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవానికి భక్తుల నీరాజనం
ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక

న్యాల్ కల్, ఫిబ్రవరి 15, (జనం సాక్షి) : బంజారాల ఆరాధ్య దైవం, భారతావని గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త, సంఘసంస్కర్త శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకను మండలంలోని గిరిజన భక్తులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా.. మండల అధికార పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సక్కులాల్ రాథోడ్, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకను ఘనంగా చేపట్టారు. మండలంలోని ముంగి, న్యాల్ కల్, రుక్మాపూర్, గుంజేటి, హద్నూర్, న్యామతాబాద్, తదితర గ్రామ పంచాయతీల పరిధిలోని గిరిజన తండాలకు చెందిన సేవాలాల్ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముంగి ఆశ్రమంలోని శ్రీ ఆదిలక్ష్మి మాత, శ్రీ దేవగిరి మహారాజ్ లను భక్తులు దర్శించుకుని బోగ్ బండార్, ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ ఆవరణలో మహిళలు యువతులు ఆట, పాటలతో ఆడి పాడారు. అనంతరం ఆశ్రమం నుండి ముంగి ప్రధాన కూడలి, న్యాల్ కల్ లోని శ్రీ శివాజీ మహారాజ్ విగ్రహం వరకు శోభయాత్రను నిర్వహించారు. న్యాల్ కల్ బైపాస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ వరకు సేవాలాల్ మహారాజ్‌ను స్మరించుకొని నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో హాజరైన యువకులు, మహిళలు ఆట, పాటలతో ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో భక్తులు చందర్, గోవర్ధన్, తారాసింగ్, దేన్యనాయక్, శెట్టి, శ్రీను, చందర్, వినోద్, కిషన్, ప్రకాష్, బబ్లు, దాములా, వకీల్, రాజు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



మక్తల్ , ఫిబ్రవరి 15 (జనంసాక్షి) మక్తల్ నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా మక్తల్ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీ ఉమా మహేశ్వరాలయం, శ్రీ కుంబేశ్వరాలయం, శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయం ,శ్రీ ఈశ్వరాలయం, శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయం తో పాటు ఊరూర శివాలయాల్లో వైభవంగా అభిషేకాలు చేయించారు. భక్తులు పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం శ్రీ ఉమా మహేశ్వరాలయం లో తెల్లవారుజామున మూడు గంటల నుండి మధ్యాహ్నం వరకు స్వామివారికి ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి, సిద్ద రామయ్య స్వామి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారికి అభిషేకాలు చేయించారు. అభిషేకాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల శివ నామ స్మరణతో శివాలయాలు మారుమోగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు క్యూ కట్టారు. దర్శనం కోసం గంట నుండి రెండు గంటల వరకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలువురు భక్తులు మహాశివరాత్రి పురస్కరించుకొని ఉపవాస దీక్షలతో శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. రోజంతా శివాలయాల వద్ద భక్తుల ఓంకార నాదం శివనామస్మరణతో శివాలయాలు గ్రామాలు మారుమోగాయి. ఎక్కడ చూసినా భక్తిభావం ఉట్టిపడింది. పెద్దలు మహిళలు వృద్ధుల కాకుండా చిన్నారులు సైతం ఆలయాలకు తరలివచ్చి పరమశివుడిని దర్శించుకున్నారు. ఉపవాస దీక్షలు చేపట్టారు. దర్శనం కోసం గంటల కొద్ది నిలబడిన భక్తులు ఓంకార నాథంతోపాటు ఓం నమః శివాయ అంటూ చేసిన శివనామస్మరణ మారుమోగింది. గ్రామ గ్రామాన శివాలయం వద్ద భక్తులు అభిషేకాలు భజనలు కొనసాగాయి. మండలంలోని పసుపుల వద్ద పవిత్ర కృష్ణా నది ఒడ్డున వెలసిన శ్రీక్షేత్ర శ్రీ వల్లభ పురం దత్త క్షేత్రం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా దత్త పీఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రాఘవేంద్ర శివాలయంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలి వచ్చి పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని శివుడికి అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా అన్న పూర్ణా దేవిని, శ్రీ శ్రీ శ్రీ స్వామి విఠలానంద సరస్వతి మహారాజ్ (విఠల్ బాబా)గురు మందిరాన్ని దర్శించుకున్నారు. ఆయా ఆలయాల వద్ద స్వామివారి దర్శనం కోసం తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు .ఈ వేడుకల్లో శ్రీ ఉమా మహేశ్వరాలయం ఆలయ కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ, బి. ఆంజనేయులు సూర్య, సివి.ఆంజన యులు, పోలేపల్లి అనంతకుమార్, చిన్న కృష్ణయ్య, బి.శ్రీనివాసులు, శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు మిఠాయి రమేష్, శ్రీపాద శ్రీవల్లభ పురం దత్త పీఠం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి సభ్యులు, పసుపుల దత్తు, చిట్యాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



**- ఆలయాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తులు**

**- శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు**





**పరమశివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి**

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**త్రిపురాంతకేశ్వర అయ్యా సాగర క్షేత్రాన్ని దర్శించుకున్న టాస్క్**

**- సిఓఓ సుంకిరెడ్డి**

కల్వకుర్తి,ఫిబ్రవరి 15 (జనంసాక్షి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొనఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఆమనగల్ మండలం రాంనుంతల గ్రామ పంచాయతీశ్రీ త్రిపురాంతకేశ్వర అయ్యసాగర క్షేత్రాన్ని సందర్శించి,శ్రీ వీరభద్ర స్వామి వారి దర్శనం చేసుకొని, శివాలయంలో స్వామి వారికి రుద్రా భిషేకం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆ పరమశివుని ఆశీస్సులతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ వికాస సంఘ అధ్యక్షులు బి.నర్సిరెడ్డి, కార్యదర్శి పంచాక్షరి,ఆలయ సూపర్వైజర్ వైద్యనాథ్, మాజి సర్పంచ్ రచ్చ శ్రీరాములు,స్థానికులు తౌర్య నాయక్, రామకృష్ణ,రవి,పంతు,రాజు తదితరులు పాల్గొన్నారు.





**భక్తులను ఆకట్టుకున్న గాయత్రి సహస్ర,దేదీప్య భరతనాట్యం**

అల్వాల్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) యాదాద్రి, భువనగిరి జిల్లాలోని పేరు ప్రఖ్యాతలు పొందిన స్వర్ణగిరి దేవాలయంలో శనివారం నిర్వహించిన వెంకటే శ్వర్ల స్వామి బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అల్వాల్ లోని స్టూడియో పై డాన్స్ అకాడమీ శిష్యులు దేదిప్య,గాయత్రి సహస్రల భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. భరతనాట్యంలో శ్రీరామచంద్ర ప్రభు గీతానికి దేదీప్య బృందం చేసిన భరతనాట్యం, గణపతి గీతానికి గాయత్రి సహస్ర చేసిన భరతనాట్యానికి భక్తులు చప్పట్లతో అభినందించారు.ఈ సందర్భంగా స్టూడియో పై డైరెక్టర్ చాందిని మాట్లాడుతూ శాస్త్రీయ నృత్య ఆచార్య పూర్ణిమ ఆధ్వర్యంలో విద్యార్థులు చక్కగా ప్రదర్శన ఇచ్చారని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చిన్నారులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు.చిన్నారులు దేదీప్య, గాయత్రి సహస్ర తమ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. అల్వాల్ లోని జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి రెండవ తరగతి చదువుతున్నట్లు అన్నారు. పాఠశాల యాజమాన్య ప్రోత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

**శైవక్షేత్రం శ్రీ అయ్య సాగర్ క్షేత్ర ఆలయం దర్శించుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి,ఫిబ్రవరి 15,(జనంసాక్షి):**

మహా శివరాత్రి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించబడుతుంది. ఈ శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ అయ్యాసాగర్ క్షేత్రము త్రిపురాంతకేశ్వర శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు సాంప్రదాయ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపి, మహా శివరాత్రి మహిమను వివరిస్తూ ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. రాంనుంతల సర్పంచ్ శ్రీనివాస్ నాయక్,ఆలయ కమిటీ సభ్యులు,నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు నాగులు నాయక్,రాఘయిపల్లి ఉప సర్పంచ్ కొండల్ యాదవ్, నారాయణపూర్ దీ=ూ పార్టీ అధ్యక్షులు తారసింగ్ నాయక్, వార్డు సభ్యులు అంజి నాయక్, మెండే శ్రీను,నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



**భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి**



మల్దకల్ ఫిబ్రవరి 15 (జనంసాక్షి) ఓం నమశ్శివాయ అంటూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం శివాలయాలలో శివ పంచాక్షరి మంత్రం మార్మోగిపోయింది. జోగులాంబ గద్వాల జిల్లా లోని ఐదవ శక్తిపీఠం శ్రీ అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అలాగే జిల్లాలోని పలు శివాలయాలలో భక్తులు ఉపవాస దీక్షతో లింగార్చనలు బిల్వార్చనలు పంచామృతాభిషేకాలు నిర్వహించి రాత్రి జాగారం నిర్వహించి భక్తిని చాటుకు న్నారు. హరిహరాదుల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం క్షేత్ర పాలకుడైన శ్రీ ఈశ్వర ఆలయంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,భక్తులు పంచామృతాభిషేకాలు నిర్వ హించారు. అమరవాయి బిజ్వారం, ఎల్కూరు, మల్లెం దొడ్డి పాల్వాయి, సద్దలోనిపల్లి పలు గ్రామాల్లో శివరాత్రి వేడుకలు జరిగాయి. శివపార్వతి కళ్యాణాలు జరిపించారు.

**ఘనంగా మహా శివరాత్రి వేడుకలు**

**శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**

చేర్యాల ఫిబ్రవరి 15 (జనంసాక్షి) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంతో పాటు గ్రామాల్లో ఆలయాలు అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



## నేడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రాక



మిడ్జిల్ ఫిబ్రవరి 15 (జనం సాక్షి) మండలంలోని వేముల గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ శివాంజనేయ స్వామి 29వ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా సోమవారం. నిర్వహించే బండలాగుడు పోటీల కార్యక్రమానికి మాజీ మంత్రి., బి ఆర్ఎస్. జిల్లా అధ్యక్షులు డా,సి.లక్ష్మారెడ్డి. వేముల గ్రామానికి వస్తున్నాడని. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ తెలిపారు. కావున మండలం లోని వివిధ గ్రామాల సర్పంచ్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు.నాయకులు. కార్యకర్తలు హాజరు కావలసిందిగా. పిలుపునిచ్చారు.

## 4 లైన్ల రోడ్డు మంజూరు పట్ల హర్షం

**- కేంద్ర ప్రభుత్వానికి ఎంపీకి కృతజ్ఞతలు**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**



నారాయణపేట ఫిబ్రవరి 15 (జనం సాక్షి): గుడేబల్లూర్ – మహబూబ్ నగర్ మధ్య 80 కి.మీ.4 లైన్ల రోడ్డు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం పట్ల నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని మక్తల్ నియోజకవర్గం గుడేబల్లూర్ బి మహబూబ్నగర్ మధ్యన 80 కిలోమీటర్ల దూరం నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు 3175 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షణీయం అన్నారు.ఈ రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయడానికి కృషి చేసినటువంటి పాలమూరు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డి.కె.అరుణమ్మ కు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల హైదరాబాద్ నుండి పనాజీ ( గోవా)కి వెళ్లే దూరం తగ్గడమే కాకుండా దాదాపు 3 గంటల సమయం ఆదా అవుతుందన్నారు. దీనివల్ల ఆర్థికంగా ఎంతో లాభం చేకూరుతుందనీ, అంతేకాకుండా జడ్చర్ల సెజ్, రైచూర్ బిబళ్లారి కారిడార్,( హైదరాబాద్బి బెంగళూరు) జడ్చర్ల వరకు గల కారిడార్ కు ఎంతో ఉపయోగం కలుగుతుం దన్నారు.. ఈ రోడ్డు తో పాటు తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు రోడ్లకు నిధులు మంజూరు చేసి తెలంగాణ అభివృద్ధి పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి తన చిత్తశుద్ధినీ నిరూపించు కున్నదనీ అన్నారు. మహా శివ రాత్రి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐదు సంవత్సరాల బాలికను తల్లి చెంతకు చేర్చిన జిల్లా అదనపు ఎస్పీ

మెదక్ జిల్లా బ్యూరో/పాపన్నపేట, ఫిబ్రవరి 15 (జనం సాక్షి): ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో తప్పిపోయిన ఐదు సంవత్సరాల బాలికను తల్లి చెంతకు చేర్చిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మానవీయతను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భారీగా భక్తుల రద్దీ ఉన్న నేపథ్యంలో ఐదు సంవత్సరాల బాలిక తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఏడుస్తూ కనిపించింది. ఈ సమయంలో బందోబస్తును పరిశీలిస్తూ వచ్చిన అదనపు ఎస్పీ మహేందర్ ఆ బాలికను గమనించారు. వెంటనే బాలికను దగ్గరకు తీసుకుని, బిస్కెట్ ప్యాకెట్లు కొనిచ్చి, వాటర్ బాటిల్ అందజేసి ఆప్యాయంగా మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం బాలిక నుంచి తల్లిదండ్రుల వివరాలను తెలుసుకున్నారు. సమాచారం సేకరించిన తర్వాత సంబంధిత పోలీస్ సిబ్బంది సహకారంతో బాలిక తల్లిదండ్రులను గుర్తించి, సురక్షితంగా బాలికను వారి చెంతకు అప్పగించారు. బాలికను తిరిగి పొందిన తల్లిదండ్రులు పోలీస్ శాఖకు, ముఖ్యంగా అదనపు ఎస్పీ మహేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# చైర్మన్ పీఠం ఎవరికి వరించెనో..!



### నేడే మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 15 : చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో ఐదు కాంగ్రెస్, ఏడు బీఆర్ఎస్ గెలుచుకున్నాయి. చైర్మన్ ఎస్సీ మహిళా రిజర్వేషన్ రావడంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇద్దరూ తీవ్రంగా పోటీ పడుతున్నారు.

ఎన్నికల ముందు మాట ఇచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తమకే చైర్మన్ అవకాశం కల్పిస్తాడన్న భరోసాతో ముస్త్యాల అరుణ బాల నర్సయ్య ఉండగా, కమలాపురం గీతాంజలి మాల సామాజిక వర్గానికి చెందిన మహిళ కావడంతో తమ వర్గానికి చైర్మన్ అవకాశం కల్పించాలని మాలలు గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఇద్దరు మహిళల్లో "చైర్మన్ గిరి" ఎవరికి అవకాశం కల్పించనున్నారో ఎమ్మెల్యే పై ఆధారపడి ఉంది. కౌన్సిలర్లకు వచ్చిన మెజార్టీ వారి వివరాలు.. ఒగ్గు వెంకటమ్మ 138 కాంగ్రెస్, కమలాపురం గీతాంజలి 223 బీఆర్ఎస్, కొమ్ము రాజేశ్వరి 452 కాంగ్రెస్, నిమ్మ సుప్రజా 391 బీఆర్ఎస్, వెలుగల దుర్గయ్య 339 కాంగ్రెస్, ముస్త్యాల అరుణ 145 బీఆర్ఎస్ , పోతుగంటి ప్రసాద్ గౌడ్ 317 కాంగ్రెస్, బుదారి సురేష్ 390 బీఆర్ఎస్, వీరబత్తిని సదానందం 260 బీఆర్ఎస్, మేడిశెట్టి ఉమా 153 బీఆర్ఎస్, ఎజాజ్ అహ్మద్ బబ్లు 147 బీఆర్ఎస్, మహమ్మద్ షరీఫా బేగం 52 కాంగ్రెస్ గెలుపొందారు. సోమవారం చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఘనంగా సంత్ సేవా లాల్ మహా రాజ్ 287వ జయంతి



చిన్నశంకరంపేట: ఫిబ్రవరి 15(జనం సాక్షి) మండలంలోని కామారం గ్రామ తండాలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహా రాజ్ 287జయంతి సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమం భారీ ర్యాలీతో తండావాసులు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ సంత్ సేవా లాల్ మహా రాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడవాలని అతని ఆశయాలను కొనసాగించాలని, కోరారు. ఇట్టి కార్యక్రమం రవి చంద్, గ్రామ పెద్దలు, తండావాసులు, మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది.

## పార్వతి పరమేశ్వర ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు



**గ్రంథాలయ సంస్థ చైర్మన్ దంపతుల పూజలు**




రాయికోడు, ఫిబ్రవరి 15,(జనం సాక్షి) మండల పరిధిలోని కుసునూరు గ్రామంలో గల శ్రీ శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి దేవాలయంలో గత వారం రోజుల నుండి శివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు దేవాలయంలో భజన కీర్తనలు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి కర్చల్ తదితర గ్రామాల భజన మండలి భక్తులు రాత్రంతా భజన కీర్తనలు నిర్వహించి జాగరణ చేశారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య దంపతులతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, పలువురు ప్రముఖులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు తీర ప్రసాదాలు అందజేశారు. అతిథులందరికీ గ్రామ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,మాజీ ఎంపిటిసి శివ కుమార్ పాటిల్, మాజీ సర్పంచ్ బసవరాజ్ తదితర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సన్మానించి దేవాలయ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వి శ్రీనివాస్, నాయకులు హనుమాన్ గౌడ్, న్యాయవాది రిషికేష్, సంగమేశ్వర పాటిల్, మాజీ డైరెక్టర్ బసవరాజ్, ధర్మ రెడ్డి పలువురు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తీర్పును శిరసావహిస్తా

**ఓడినా ప్రజల సేవలో ఉంటా**

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ**



నారాయణపేట ఫిబ్రవరి 15 (జనం సాక్షి): ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓట్లు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానని నారాయ ణపేట మున్సిపా లిటీ 22వ వార్డు బిజెపి అభ్యర్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనకు ఓటు వేసి మద్దతు తెలిపిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల్లో తమ ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజల సేవకే అంకితం అవుతానని స్పష్టం చేశారు.

## అమర జవాన్లకు ఘన నివాళి



చిన్న శంకరం పేట ఫిబ్రవరి 15(జనం సాక్షి) మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో ఆదివారం పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలను పెంచిన అమరవీరుల స్మార కార్తం గ్రామ సర్పంచ్ బండారి నాగభూషణం ఆధ్వర్యంలో గ్రామస్తులు యువకులు నివాళులర్పించారు అనంతరం యువకులు కోవత్తులు వెలిగించి బ్లాక్ డే నిర్వహించారు వాళ్ళ త్యాగాలను స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు దేశరక్షణలో సైనికుల పోరాటం మరువలేదని వారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హరహర మహాదేవ



మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

అమీన్పూర్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజవర్గంలో అమీన్పూర్ పట్టణంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డి ఆయన సతీమణి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి శంభు లింగేశ్వరాలయం, లక్ష్మీ గణపతి కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని కోరినట్లు తెలిపారు. ఈ పవిత్రమైన మహాశివరాత్రి రోజున రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అన్నారు. సనాతన సంస్కృతిని కాపాడుతూ, ప్రజల అభివృద్ధి, రాష్ట్ర అభ్యున్నతే మా సంకల్పం అన్నారు.

**శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు**

రామచంద్రపురం, ఫిబ్రవరి 15(జనం సాక్షి)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండల పరిధిలోని శివాలయాలు భక్తజనసందోహంతో కళకళలాడాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరగా, "ఓం నమఃశివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. బీహెచ్ఈఎల్ పరిధిలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లింగార్చనలు వైభవంగా నిర్వహించారు. కొల్లూరు, తెల్లాపూర్, ఎం.ఐ.జీ, ఎల్.ఐ.జీ ప్రాంతాల ఆలయాలను రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకులు, వేదపండితులు వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. మహిళలు, యువతులు దీపారాధనలు నిర్వహించగా, కొందరు భక్తులు ఉపవాస దీక్షలు ఆచరించారు. రాత్రి జాగరణ కార్యక్రమాలు, భజనలు, శివనామసంకీర్తనలతో భక్తి వాతావరణం నెలకొంది.

**పోలీసుల కట్టుదిట్టమైన భద్రత..**

పర్వదినం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన ఆలయాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకల సమన్వయం, క్యూ లైన్ల నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తూ చట్టం- శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారు. రామచంద్రపురం మండలంలో మహాశివరాత్రి వేడుకలు భక్తి, భద్రతల మధ్య ప్రశాంతంగా ముగిశాయి.





**ప్రత్యేక పూజలు నిర్వహించిన జేఎస్ఆర్**

కోహెడ ఫిబ్రవరి 15 (జనం సాక్షి):

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పరిధిలోగల సోమారం పల్లిలో మహా శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి వారి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. అనంతరం ఆయన ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలత సురేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాగుల మహేష్,ఆలయ కమిటీ చైర్మన్ నక్క పరమేశ్వర్ రెడ్డి,మ్యకల రజినీకాంత్ రెడ్డి, బత్తుల శంకర్ బాబు,కాయిత అరుణ్ రెడ్డి,గొల్లపల్లి వీరాచారి,మెతుకు రమణ రెడ్డి,రాగుల రాజు,ఇట్టిరెడ్డి నరసింహ రెడ్డి,నక్క యాదిరెడ్డి,వెంకటేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తజనంతో కిక్కిరిసిన బీరంగూడ గుట్ట

**- స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు**



అమీన్పూర్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. దేవాలయంలో తెల్లవారుజామున రెండు గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులకు ధర్మ దర్శనం కల్పించారు. మహా మండపంలో స్వామివారికి అభిషేక కార్యక్రమాలు సాయంత్రం వరకు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుంచి స్వామివారిని దర్శించేందుకు భక్తులు క్యూ లైన్ లలో వేచి ఉన్నారు. భక్తులకు క్యూలైన్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ యంత్రాంగం తగిన ఏర్పాటు చేసింది. క్యూ లైన్ లో ఉన్న వారికి మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. బీరంగూడ కమాన్ నుంచి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 350 మంది పోలీసులు భక్తులకు ఇబ్బందులు రాకుండా విధులు నిర్వహించారు. రామచంద్రపురం, భారతి నగర్ కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సెక్రటేరియట్ అదనపు కలెక్టర్ కిషన్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ సోదరుడు మధుసూదన్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. శేర్లింగంపల్లి డిసిపి శ్రీనివాస్, శేర్లింగంపల్లి పటాన్చెరువు ఏసీపీలు శ్రీనివాస్



కుమార్, ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. సినీ హీరో మంచు మనోజ్ కుమార్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ ఆయన అనుచరులతో పాటు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న బీరంగూడ గుట్టపై రాత్రి రెండు గంటల నుంచి ప్రత్యేక పూజల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించారని తెలిపారు. భక్తులకు విఐపి లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు జరిగాయి అన్నారు. రాత్రి రెండు గంటల నుంచి సాయంత్రం వరకు సుమారు మూడు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు**



జోగిపేట ఫిబ్రవరి15 (జనం సాక్షి)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో పండగను భక్తిశ్రద్ధ లతో జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు ఆధ్యాత్మిక చింతనతో ఆయా గ్రామాలలోని శివాలయాలను దర్శించుకున్నారు. జోగిపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం జోగినాథ టెంపుల్ పార్వతీశాలయంలో భక్తులు బారులు తీరి శివుని దర్శించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్కపొద్దులతో భక్తులు నియమ నిష్ఠలతో ఉండి సాయంత్రం వేళలో ఆయా దేవాలయాల వద్ద ఒక్కపొద్దులు వదిలారు. మండలంలోని మొత్తం శివాలయాలు శివనామ స్మరణతో మారు మృగాయి.



**భక్తిపారవశ్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం.. సాంబశివాలయంలో స్వామివారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు**

మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15 (జనం సాక్షి):

జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. తెల్లవారు జాము నుండే భక్తులు శివాలయాలకు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతనమైన మరియు ప్రసిద్ధి చెందిన సాంబశివాలయం (పెద్ద శివాలయం) భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

**శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు**

మహాశివరాత్రిని పురస్కరించుకుని సాంబశివాలయాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. హర హర మహాదేవ, శంభో శంకర అనే నాదంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఆలయ కమిటీ వారు తాగునీరు మరియు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేవలం జిల్లా కేంద్రంలోనే కాకుండా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉపవాస దీక్షలతో, రాత్రంతా జాగరణ చేస్తూ శివయ్య సేవలో తరించారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ శాఖ వారు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడిపారు.

**భక్తులతో కిక్కిరిసిపోయిన శివాలయాల**

మిడ్జిల్. ఫిబ్రవరి 15 (జనం సాక్షి)

మండలంలోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు ఉపవాసాలతో శివాలయాల్లో శివపూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలను అంగరంగ వైభవంగా పూల తోరణాలతో ముస్తాబు చేశారు. భక్తులు ఆరాధ్యంగా కొలిచే శివ నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగాయి. భక్తిశ్రద్ధలతో శివుని భక్తులు ఆరాధించారు. ఉపవాసముండి రాత్రి జాగరణ నిర్వహించారు. ఆలయంలోని శివరాధన కార్యక్రమంలో భాగంగా భక్తులు భజనలు చేశారు భజన కీర్తనలతో దేవాలయాలు తెల్లవారులు మార్మోగాయి. కోరిన కోరికలు తీర్చే శివయ్యను మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించారు. మండలంలోని మసిగుండ్లపల్లి. వేముల. మిడ్జిల్. వాడియాల. కొత్తూర్. మల్లాపూర్. గ్రామాలతోపాటు మండలంలోని శివాలయాల ప్రాంగణంలో భక్తుల రద్దీతో దేవాలయాలు. కన్నుల పండుగ మారాయి.



# మారుమోగిన శివనామ స్మరణ







శ్రీ ఉమామహేశ్వరం కొండపై మహాశివరాత్రికి భారీగా తరలివచ్చిన భక్తులు

అచ్చంపేట రూరల్, (జనంసాక్షి) ఫిబ్రవరి 15: శ్రీశైలం ఉత్తరముఖ త్వరంగా పిలుస్తున్న శ్రీ ఉమామహేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు. భక్తజనోత్సవంతోహంతో కిటకిటలాడింది. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. భక్తులు ముందుగా పాపనాశినిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గర్భగుడిలోని ఉమా సదులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. అర్చకులు వీరేశాస్త్రి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉమామహేశ్వర వ్రతాలను ఆచరించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నల్లమల్ల అభయారణ్యంలోని ఐ నో సమీపంలో వెలసిన అంతర్గంగా వద్ద మహాశివరాత్రి వేడుకలు కోలాహలంగా నిర్వహించారు పోల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీధర్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చారు.

**వైభవంగా వీర బ్రహ్మంగారి కల్యాణోత్సవం**

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

వెల్దండ ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, బ్రహ్మగిరి దేవాలయ 34 వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి పవిత్ర అభిషేకం నిర్వహించి, గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో మాత గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రహ్మంగారి, గోవిందమల వివాహ మహోత్సవం భక్తి , యోగమార్గంలో జరిగిన పవిత్రమైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య, కమిటీ సభ్యులు మిరియాల రాజయ్య, కాసోజు పాండు చారి,కృష్ణయ్య చారి, పురుషోత్తం చారి, రామాచారి, నాయకులు కాసారం వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి ప్రవీణ్, గుద్దేటి ప్రభాకర్, జంగిలి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ శివ స్వాముల ఘనంగా జ్యోతిర్ముడి**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో గల శ్రీ నీలకంటేశ్వర సన్నిధానం శివ స్వాములు శివరాత్రి పర్వదినాన ఆదివారం శివ స్వాములు జ్యోతిర్ముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం అయ్యప్ప దేవాలయం అయ్యగారు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శివ స్వాములకు జ్యోతిర్ముడిని వేదమంత్రాల తో ఓడినింపజేశారు. ఈ జ్యోతిర్ముడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు వారి కుటుంబీకులు హాజరయ్యారు. జ్యోతిర్ముడి కార్యక్రమంలో శివ స్వాములు కొండకింది మాధవరెడ్డి, మూర్తి, వెంకటేష్, నాగరాజు, శ్రీకాంత్, శివ, టాక్రియా నాయక్, గోపాల్ నాయక్, వెంకటేష్, రమేష్, గంగాధర్, చెన్నకేశవులు, శ్రీనివాసులు తో పాటు తదితర స్వాముల పాల్గొని జ్యోతిర్ముడి స్వాములు శ్రీశైలంకి బయలుదేరారు.



## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు..

సదాశివపేట ఫిబ్రవరి 15(జనం సాక్షి)
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సదాశివపేట పట్టణ, మండల పరిధిలోని శివాలయాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరగా, “ఓం నమఃశివాయ” నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. మండల పరిధి నందికంది గ్రామంలోనీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లింగార్చనలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శంభు లింగేశ్వర ఆలయం, ఈశ్వర మార్కండేయ మందిరం,సంగమేశ్వర ఆలయాలను రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకులు, వేదపండితులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. మహిళలు, యువతులు దీపారాధనలు నిర్వహించగా, కొందరు భక్తులు ఉపవాస దీక్షలు ఆచరించారు. రాత్రి జాగరణ కార్యక్రమాలు, భజనలు, శివనామసంకీర్తనలతో భక్తి వాతావరణం నెలకొంది.

**పోలీసుల కట్టుదిట్టమైన భద్రత.....**

శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన ఆలయాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకల సమన్వయం, క్యూ లైన్ల నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తూ చట్టం--శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారు. సదాశివపేట మండలంలో మహాశివరాత్రి వేడుకలు భక్తి, భద్రతల మధ్య ప్రశాంతంగా ముగిశాయి.





**సప్త ఋషుల తపో భూమి అధ్యాత్మికం వనమంతా .. శివ నామస్మరణ**

**వనదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**

పాపన్నపేట, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):సప్త ఋషుల తపో భూమిలో మహాశివరాత్రి వేళ మెదక్ జిల్లా ఏడుపాయలలో వనదుర్గమ్మ.. శివ నామస్మరణతో అధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులతో వనదుర్గమ్మ క్షేత్రం శోభయమానంగా విరాజిల్లుతోంది. మహాశివరాత్రి పురస్కరిం చుకొని గర్భగుడిలో కొలువైన దుర్గమ్మకు అర్చకులు వేకువ జామున విశేష పూజలు నిర్వహించారు. దుర్గా మాతను బంగారు కిరీటం,వెండి కన్నులు, ముక్కు పుడక, గజ మాల, పుష్పాలతో సుందరంగా అలంకరిం చారు. మూడు రోజుల వనజాతరలో భాగంగా రాష్ట్ర ప్రభు త్వం తరపున మొదటి రోజు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు అమ్మవారికీ పట్టు వస్త్రాలు సమర్పించారు.ధ్వజ స్తంభం ప్రధానాలయం ముందు నదిపాయలో కొలువుదీరిన శివుడి ప్రతిమ వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు దుర్గమ్మ ను దర్శించుకున్నారు. అనం తరం ఉచిత బస్సు సేవలను కలెక్టర్ ప్రారంభిం చారు. మెదక్ ఎమ్మెల్యే జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్,మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత రావు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం భక్తులు శివాలయం వద్ద వివిధ రకాల పండ్లను ఆరగించి ఉపవాస దీక్ష ను విరమించారు.భక్తులు స్నాన గుండం,వనదుర్గా ప్రాజెక్ట్,మంజీరా నది పాయలో, షవర్ల కింద పుణ్య స్నానమాచారించారు. క్యూలైన్ల లో వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలు, ఒడిబియ్యం, వెండి, బంగారు ఆభరణాలను,కానుకలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆర్టీసీ బస్సుల ద్వారా ఆదివారం సాయంత్రం నుండి ఈ ప్రాంతానికి భక్తుల రాక క్రమక్రమంగా పెరిగింది. నేడు సోమవారం బండ్ల ఊరేగింపు సందడిగా జరగనుంది. ఆలయ ఈఓ వీరేశం, జిల్లా పాలన, పోలీస్ యంత్రాంగం విధుల్లో నిమగ్నమయ్యారు.

**గుండాల శివాలయంలో సీఐ ప్రత్యేక పూజలు**

వెల్దండ ఫిబ్రవరి 15 (జనంసాక్షి) : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. దంపతులను అర్చకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు.







